క్లుప్తంగా

వలంటీర్లకు దరఖాస్తు చేసుకోండి

పుల్లంపేట : మండలవ్యాప్తంగా ఉన్న ఐదు వలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ రఘురాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వత్తలూరు 1, రెడ్డిపల్లి 2, అనంతయ్యగారిపల్లి 2 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ డిసెంబర్ 8 అని చెప్పారు. డిసెంబర్ 11, 12న ఇంటర్వ్యూలు, 15న నియామక పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

వైభవంగా అంబలం పూజ


పూజలో పాల్గొన్న మాలధారులు

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని కుర్నూతల బ్యాంక్ సమీపంలో గోవిందు వెంకటేశు కుమారులు గోవిందు నాగరాజు, గోవిందు శ్రీకాంత్, గోవిందు సురేష్‌ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. రమణ గురుస్వామి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. పూజలో మాలధారులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదాలు (బిక్ష) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు వెంకటేష్, గంగయ్య, రమణ, వేణుగోపాల్, బుజ్జి, మాలధారులు భక్తులు పాల్గొన్నారు.

రక్తదానం

రాయచోటి అర్బన్ : అత్యవసర పరిస్థితులలో ఉన్న వ్యక్తికి రక్తం అవసరం ఉండటంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం చేయించి ఆదుకున్నారు. పట్టణానికి చెందిన సలాంకు అపరేషన్ చేసేందుకు రక్తం అవసరమైంది. కుటుంబీకులు లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సహాయం కోరారు. స్పందించిన ఆయన పట్టణానికి చెందిన చవ్వాకుల మదన్ మోహన్‌తో రక్తదానం చేయించారు.

శరవేగంగా మరమ్మతులు


పనులను పరిశీలిస్తున్న క్రీడాకారులు

నందలూరు (రాజంపేట) : అరవపల్లిలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మరమ్మతు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీనియర్ క్రికెట్ ప్లేయర్ పల్లె గ్రీష్మంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రౌండ్ మరమ్మతుల సమస్య ఎంతో కాలంగా కలగా నిలిచిపోయి ఉండగా పలువురు క్రీడాకారులు నూతన స్టేజీ భవనం, స్త్రీలకు, పురుషులకు డ్రెస్సింగ్ రూముల నిర్మాణం, ఇతర మరమ్మతులకు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డికి విన్నవించుకోగా ఆయన స్పందించి పనులు మొదలయ్యేలా చేశారన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు జి.మల్లికార్జున రెడ్డి, ఆనాల మధు యాదవ్, క్రికెట్ కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్ రాజ్, సీనియర్ క్రీడాకారులు రంజిత్, గంగయ్య, శాంత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ, మహిళలు

ఓబులవారిపల్లె : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపీడీఓ విజయారావు పేర్కొన్నారు. మంగళవారం జెండర్ బేస్డ్ వయోలెన్స్ మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలని, మహిళల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 18 సంవత్సరాలు నిండాకనే యువతులకు వివాహం జరిపించాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి మండల కేంద్రంలో స్వయం సహాయక అంగన్‌వాడీ టీచర్లతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం ఆర్ముగం, సీసీలు, బీఓ ఏలు, మహిళా సమాఖ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా


మాట్లాడుతున్న రెవ. డాక్టర్ మద్దు బాలస్వామి

రాయచోటి టౌన్ : మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ముఖ్యమంత్రి క్రైస్తవ సలహాదారుడు రెవ.డాక్టర్ మద్దు బాలస్వామి అన్నారు. మంగళవారం రాత్రి రాయచోటిలోని ఇక్తూస్ ప్రార్థన మందిరంలో దైవ సేవకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను సీఎం జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు. డాక్టర్ అంజల బాబు, జాన్ బాబులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయి

గడప గడపకు మన ప్రభుత్వంలో కొరముట్ల శ్రీనివాసులు, కొండూరు అజయ్‌రెడ్డి


మంగంపేట సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు, కొండూరు అజయ్ రెడ్డిలు

పెనగలూరు : ప్రజలు రాష్ట్రంలో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డినే కోరుకుంటున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం నల్లపరెడ్డిపల్లి పంచాయతీ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం బుట్టిరెడ్డిగారిపల్లి, ముండ్లవారిపల్లి, నండింపల్లి, బెస్తపల్లి, నల్లపరెడ్డిపల్లి దళితవాడ, అరుంధతివాడ, ఎస్టీ కాలనీలలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కొరముట్ల మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే స్పందన చూస్తుంటే మరలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. అందుకే ప్రతి ఇంటివద్దకు వెళ్లగానే మహిళలు చిరునవ్వుతో సంక్షేమ పథకాలు కరపత్రాలను చూపిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే పక్కా గృహాలు కావాలనుకునేవారికి సంబంధిత అధికారులతో చర్చించాలన్నారు. ముఖ్యంగా రోడ్లు కావాల్సిన వారికి వెంటనే రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన బెస్తపల్లి వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి జిల్లా అధ్యక్షులు పంజం సుకుమార్ రెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ శ్రీధర్‌రావు, బండి సానా రెడ్డి, మండల జేసీఎస్ ప్రెసిడెంట్ లేబాకు వెంటరెడ్డి, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటరెడ్డి, సిద్ధవరం శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ నాగసుబ్బారెడ్డి, ఎంపీటీసీ రోశయ్య, పిచ్చి రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమశిల జలాలతో సశ్యశ్యామలం

సోమశిల నుంచి రాబోతున్న బ్యాక్ వాటర్ పెనగలూరు, చిట్వేలి మండలాలకు జీవంలాంటిదని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం పెనగలూరు మండలంలో వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం పెనగలూరు, చిట్వేలి మండలాలకు నీరు అందించే స్కీమ్‌కు ప్రణాళికలు రచించామన్నారు. నందలూరు మండలం చుక్కాయపల్లె గ్రామం నుంచి సోమశిల బ్యాక్ వాటర్ తీసుకువస్తే రెండు మండలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులతో చర్చించి రెండు మండలాల పరిధిలోని 18 చెరువులకు నీరు నింపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం సీఎం వైఎస్ జగన్‌ను ఒప్పించి రూ. 215 కోట్ల నిధులను మంజూరు చేసేలా జీఓ విడుదల చేయించామన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఎన్నికలకు ముందే పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సమ్మతితోనే పునరావాసం

ఓబులవారిపల్లె : గ్రామస్తుల సమ్మతితోనే మెరుగైన పునరావాసం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో మంగంపేట కాపుపల్లె దళితవాడ గ్రామస్తులకు పునరావాసం కల్పనపై ప్రజలు, కలెక్టర్, జేసీతో కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వవిప్ మాట్లాడుతూ మంగంపేట, కాపుపల్లె దళితవాడ ప్రజలు అనుకూలమైన ప్రదేశంలో వారి సమ్మతితో పునరావాసం కల్పించి ప్లాట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కలెక్టర్ పూర్తిస్థాయిలో పరిశీలించి పునరావాసం కల్పిస్తారన్నారు. అనంతరం మంగంపేట దళితవాడ గ్రామస్తులు తమ అభిప్రాయాలను కలెక్టర్, ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ గ్రామస్తులతో మాట్లాడుతూ కాపుపల్లె గ్రామస్తులకు కేటాయించిన ప్లాట్లకు ఎగువ ప్రాంతంలోని ప్రదేశాన్ని కేటాయించేందుకు పరిశీలిస్తామని, స్థలాన్ని గ్రామస్తులు పరిశీలించి తెలియజేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పండుగోల మణి, కాపుపల్లి దళితవాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

రాజంపేట టౌన్ : ఈనెల 30వ తేదీ నుంచి రెండు రోజులపాటు అన్నమయ్య జిల్లా, ఉమ్మడి వైఎస్సార్‌జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ పట్టణ ఉపాధ్యక్షుడు ఎన్.పృథ్వీకుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ నాల్గవ మహాసభ పోస్టర్‌లను మంగళవారం యూనియన్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పృథ్వీకుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ రాజీలేని పోరాటం సాగిస్తుందన్నారు. రాయచోటిలో జరిగే మహాసభలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన విషయాలపై రాష్ట్ర నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శివశంకర్, శివకృష్ణ, జగన్, చరణ్‌రాజ్, వేదరక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు దోపిడీపై విచారించండి

రాయచోటి అర్బన్ : 10వ తరగతి పరీక్ష ఫీజు వసూలు పేరుతో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పాల్పడుతున్న దోపిడీపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది పరీక్ష ఫీజు రూ. 125లు వసూలు ఉండగా ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి రూ.1500 నుంచి రూ.2000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంపై డీఈఓ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. వీరాంజనేయులు, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

'పూలే' అడుగుజాడల్లో నడుద్దాం


సుండుపల్లెలో పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


రైల్వేకోడూరు: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సుండుపల్లె (రాయచోటి టౌన్) : మహిళల విద్య కోసం ఉద్యమించిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆయన అడుగు జాడల్లో నడవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం సుండుపల్లె మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే 133 వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహిళల విద్య కోసం ఉద్యమించిన మహనీయుడని కొనియాడారు. బలహీన వర్గాల కోసం పోరాటం సాగించిన గొప్ప వ్యక్తి పూలే అని చెప్పారు.

రైల్వేకోడూరు : జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఉప సర్పంచ్ తోట శివసాయి పేర్కొన్నారు. మంగళవారం పూలే 133వ వర్ధంది సందర్భంగా పట్టణంలోని చిట్వేలి రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తోట శివసాయి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని పేర్కొన్నారు. పూలేని స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసి పదవులు ఇచ్చాడన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, శివయ్య, పట్టణ అధ్యక్షుడు సీహెచ్.రమేష్, బీసీ నాయకులు ఇనమాల మహేష్, రత్తయ్య, ఆంజనేయులు, రౌఫ్, పుష్పలత, సుబ్బరాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి


హెల్త్‌కార్డులను అందిస్తున్న విశ్వనాథరెడ్డి, అధికారులు

రామాపురం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, ఉజ్వల గ్యాస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వికసిత్ సంకల్ప యాత్ర సందర్భంగా నల్లగుట్టపల్లె గ్రామ సచివాలయంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలపై సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేవపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ అధినేత సి.వి.సుబ్బారెడ్డి ఉజ్వల కనెక్షన్ల కింద పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హైదర్‌వలి, పంచాయతీ సెక్రటరీ విమల, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హాకీ విజేతలుగా 'రాజు' విద్యార్థులు


విజేతలను అభినందిస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్ : పట్టణంలోని రాజు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు హాకీలో విశేష ప్రతిభ కనబరిచారు. బాలుర, బాలికల విభాగంలో హాకీ విజేతులుగా నిలిచారు. ఈనెల 26, 27వ తేదీలలో విశాఖ పట్టణంలో నిర్వహించిన వీవీ నాయుడు మెమోరియల్ ఇంటర్ స్కూల్ స్థాయిలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్‌లో రెండు విభాగాల్లోనూ విజయకేతనం ఎగరవేశారు. విజయం సాధించిన క్రీడాకారులను మంగళవారం రాయచోటి విద్యాసంస్థల సముదాయంలో అభినందన సభను నిర్వహించి, అభినందించారు. కార్యక్రమంలో రాయచోటి హాకీ ఫౌండర్ సీఐ చంద్రశేఖర్, రిటైర్డ్ ఆర్ఐఓ సుబ్బరాజు, రాజు విద్యాసంస్థల హెడ్‌మాస్టర్ సదాశివారెడ్డి, రాయచోటి మండల హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు దువ్వూరి నరసింహాచారి, అన్నమయ్య జిల్లా హాకీ సెక్రటరీ నాగేశ్వరావు, లయన్ హరినాథరెడ్డి, లయన్ హనుమంతు, కోతుల సుబ్బనారాయణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌కు నివాళి

రాయచోటి : మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ గఫార్ సాబ్ మృతిపట్ల అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపారు. రాయచోటి పట్టణంలోని ఆయన నివాసంలో హాజీ గఫార్ సాబ్ మృతదేహాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీతోనూ, తనతో ఉన్న అనుబంధం గుర్తుకు చేసుకొని శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, గౌస్ ఖాన్, పట్టణ కన్వీనర్ రియాజుర్ రెహమాన్, ముస్లిం మైనార్టీల నాయకులు తదితరులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

మణిహారంలా నగరవనాన్ని తీర్చిదిద్దాలి

రూ.34 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కలెక్టర్ గిరీషా పీఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


నగరవనం ఏర్పాటుపై కలెక్టర్, ఎమ్మెల్యేలకు వివరిస్తున్న అటవీశాఖ అధికారి రఘుశంకర్

రాయచోటి టౌన్ : జిల్లా కేంద్రానికి మణిహారంలా నగరవనాన్ని తీర్చిదిద్దాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు ఆదేశించారు. మంగళవారం రాయచోటి – కదిరి రోడ్డులోని యండపల్లె సమీపాన ఒంటిమామిడి చెట్టు దగ్గర నుంచి నగరవనం వరకు డీఎఫ్ఓ రూ.34 లక్షల నిధులతో నిర్మితమైన రోడ్డును వారు అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో కలియతిరిగారు. నగరవనంలో నిర్మితమవుతున్న వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్కు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, కమ్యూనిటీ హాల్, బాత్‌రూములు, వాచ్ టవర్, కంచాలమ్మ గండిలో ఏర్పాటు చేయనున్న బోటింగ్ (పడవ ప్రయాణం) తదితర అంశాలపై అటవీ శాఖ అధికారులతో చర్చించారు. అలాగే కొండ ఎక్కడానికి దిగటానికి తయారు చేసిన (ట్రెక్కింగ్) రహదారులను పరిశీలించారు. త్వరగతగతిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సోషల్ డీఎఫ్ఓ నాగమల్లేశ్వరి, రేంజ్ అధికారి రఘుశంకర్‌లకు సూచించారు. అలానే సందర్శకులకు ఆరోగ్యంతోపాటు ఆహ్లాదకరం అందించాలి తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, అటవీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై అధికారుల సర్వే


కొలతలు వేస్తున్న ప్రాజెక్టు అధికారులు, రెవెన్యూ బృందం

గాలివీడు : మండల పరిధి గరుగుపల్లె గ్రామం చామకూరివాండ్లపల్లె వద్ద కుడి పెద్దకాల్వ నుంచి పిల్లకాల్వ రైతుల సమస్యను ప్రాజెక్టు జేఈ శేషారెడ్డి, సరితలతో కలిసి ప్రాజెక్టు డీఈ శిరీష్‌కుమార్, సర్వేయర్ తిమ్మారెడ్డి, రెవెన్యూ అధికారులతో మంగళవారం పరిశీలించారు. స్థానిక రైతులు లక్ష్మినారాయణ, శ్రీనివాసులు జిల్లా కలెక్టర్‌కు పిల్లకాల్వ దారి సమస్యపై స్పందనలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో కాల్వను కొలతలు వేయడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన ప్రాజెక్టు కుడి కాలువ నుండి కుడి వైపు 250 మీటర్లు కాలువకు రహదారి ఉందని, గరుగుపల్లె నుంచి బత్తినవాండ్లపల్లె తారు రోడ్డు నుండి కుడివైపున గల పిల్లకాల్వపై రైతులు రాకపోకలు జరుపుటకు, ప్రాజెక్టు అధికారులకు కూడా రహదారి లేదని తెలియజేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకు, మండలస్థాయి అధికారులకు నివేదిక రూపంలో అందిస్తామన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనే రావాలి


రాజంపేట: కిట్ ఇస్తున్న ఎమ్మెల్యే మేడా


సంబేపల్లె మండలంలో..


లక్కిరెడ్డిపల్లె: జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిట్వేలి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పాలన కావాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని చిట్వేలి సర్పంచ్ చొడవరం ఉమామహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిట్వేలి – 2 సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నా, సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలని వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

లక్కిరెడ్డిపల్లె : అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె – 2 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, సమరసింహారెడ్డి, రవి రాజు, లక్ష్మీనారాయణ, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, రాజారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సుండుపల్లె(రాజంపేట) : రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

రాజంపేట టౌన్ : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల మోముల్లో చిరునవ్వు చూడాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మన్నూరులో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు మద్దతిచ్చి గత ఎన్నికల్లో కంటే ఇంకా ఎక్కువ సీట్లలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సుధాకర్, నవీన్‌కుమార్, జెనుగు కృష్ణారావుయాదవ్, వడ్డే రమణ, శేఖర్‌రెడ్డి, రఘురాంరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మసూద్, మధు, నర్సారెడ్డి, సుబ్బరాయుడు, శ్రీరాములు, బాబు, సునీల్ పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, సర్పంచ్ లక్ష్మీరెడ్డిలు మాట్లాడుతూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం జగన్‌ను 2024లో మరోసారి గెలిపించుకోవాలని సూచించారు.

ఓబులవారిపల్లె : ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నంపల్లి పంచాయతీ సచివాలయ పరిధిలో ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి సీఎం వైఎస్ జగన్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గజపతి రాజు, శివారెడ్డి, అనంత రాజు, చెంగల్ రాజు, ఈశ్వర్ రాజు, శంకరయ్య, ఎంపీటీసీలు యానాదమ్మ, దుర్గా ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : నాలుగున్నర సంవత్సరాలలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎస్సోమవరం గ్రామ పంచాయతీలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలే కాకుండా, ఇవ్వని సంక్షేమ పథకాలను ఇచ్చి మాట నెరవేర్చుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్నపేరూరు గ్రామ సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పెన్నపేరూరు సర్పంచ్ దిబ్బయ్య, ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, దున్నూతల రఘురాంరెడ్డి పాల్గొన్నారు.


చిట్వేలి: బ్యాగులు అందిస్తున్న నేతలు